## ఆత్మసంబంధమైన కట్టడపు రాయి నెం. 140

# నిజమైన సహవాసములోనికి ప్రవేశించుట

## (TO ENTER INTO REAL FELLOSHIP)

ఆయనతో కూడా సహవాసము గలవారమని చెప్పుకుని చీకటిలో నడచిన ఎడల మనము అబద్ధమాడుచూ సత్యమును జరిగింపకుందుము. అయితే ఆయన వెలుగులో వున్న వారమైయుందుము. అప్పుడు ఆయన కుమారుడైన యేసు రక్తము మనలను ప్రతి పాపము నుండి పవిత్రులనుగా చేయును. (యోహాను 1:3-7).

దేవుని ప్రవక్త దీని గురించి ఇలా చెప్పాడు.

అది నేను మాట్లాడుచున్న యవ్వన జంటవలెనున్నది. వారికి వివాహమైన తరువాత, అంతా అదేకాదు. వారు ఒక ప్రమాణమును చేశారు. వారు ఇంకేమీ చేయలేదు. సేవకుడు కేవలము ఇలా అన్నాడు. మీరు భార్యభర్తలని నేను ప్రకటించుచున్నాను. అది ఇంకా సిద్ధము కాలేదు. అతడు ఏమి చేస్తాడు. ఆమె కొరకు సిద్దపరచిన తనగృహమునకు అతడు ఆమెను తీసుకొని వెళ్ళును.

ఇప్పుడు దీనినిబట్టి నాతో అనేకమంది ఏకీభవించరు. కానీ, నీవు 3 గదులున్న ఇంటిలోనే జీవిస్తావు. ఓ, నీకు ఎన్నో ఇతర గదులుండవచ్చు. కానీ, నిజానికి నీకు 3గదులు మాత్రమే ఉంటాయి. అది వంటగది (Kitchen), జీవించేగది (Living Room), పడకగది (Bed Room), నీకు 3 లేక 4 పడక గదులుడవచ్చు. ఒక వంటగది, ఒక భోజనశాల అలాంటివి వుండవచ్చు. కానీ, నిజానికి ఒక వ్యక్తి 3 గదుల ఇంటిలోనే నివశిస్తాడు. నీ శరీరములోనూ నీవు 3 గదుల ఇంటిలో నివాసము చేస్తావు. ఆత్మ, శరీరము, మరియు మనస్సు. దేవుడు 3 గదుల ఇంటిలో నివశించాడు. తండ్రి, కుమార, పరిశు ద్ధాత్మ, ప్రతిది మూడులో వున్నది.

అప్పుడు ఆ యవ్వన స్త్రీలోనికి తేబడినపుడు, (అతడు ఆమెను ఎలా ఎట్లు ప్రేమించునో), కాని ఇంకనూ నిజానికి వారు పూర్తి సహవాసమును చేయలేదు. ఇప్పుడు మొదటి సంగతి... వంటగది ఏమి చేస్తుంది? నీవు అక్కడే భుజించేది. అది సంఘము యొక్క మొదటిస్థానము వలెయున్నది. నీవు ఇక్కడ భుజిస్తావు. నీవు సంఘమునకు వచ్చి, వెనుక సీటులో కూర్చుని దేవుని వాక్యమును వింటావు. ఓ, దేవా అది నేనైయున్నాను, అని మొదట నీవు చెప్పటం ప్రారంభిస్తావు. నీ స్వంత రక్షకునిగా నీవు ఆయనను అంగీకరిస్తావు, విశ్వాసము ద్వారా నీవు దానిని పట్టుకుంటావు. అప్పుడు దేవుని వాక్యమును తినుట ప్రారంభిస్తావు, నీవు వాక్యము పట్ల ఆనందిస్తావు. నీవు ఆయనను నీస్వంత రక్షకునిగా అంగీకరించినట్లుగా అనుభూతిని పొందుతావు. నీవు వాక్యమును విందుగా చేయటం ప్రారంభిస్తావు, నీవు వాక్యము పట్ల ఆనందిస్తావు. నీకు సరిపోయినది లేక

సరికానిది ఏదో బోధకుడు చెప్పని ఎడల, నీవు మందిరములో నుండి బయటకు నడుచుకొని వెళ్ళిపోతావు. నీవు లేచి బయటకు వెళ్ళిపోతావు. నీవు లేచి బయటకు వెళ్ళిపోతావు కానీ, నీవు క్రీస్తును ఒకసారి అంగీకరించిన తరువాత, అప్పుడు నీవు వేరు చేయబడియున్నావు. దేవుని వాక్యము అను వేరుచేయు నీళ్ళ ద్వారా, నీవు నీ తప్పు ఆలోచనల నుండి వేరు చేయబడ్డావు. (ఎఫెసీ 5:25-27).

ఇక తరువాత విషయము, జీవించే గదిలోనికి (Living Room) నీ చిన్న వధువుని తీసుకుని వస్తావు. ఆమె తన ముసుకుని తీసివేయును. నీవు కొంచెం సమీపమునకు వచ్చుచున్నావు. తరువాత నీవు ఆమె చుట్టూ చేతులేసి, ఆమెతో మాట్లాడి, ఆమెను హత్తుకొనుచున్నానన్నావు. ఆవిధముగానే అది ప్రభువైన యేసు యొక్క సహవాసములోకి వస్తుంది. నీవు దానిని చేయుటకు మునుపు, నీవు నీ పాపముల నుండి వేరుచేయబడ్డావు.. తరువాత నీవు ప్రభువు యొక్క సువార్తను హత్తుకుంటావు. నీవు నీ హృదయమంతటితో సువార్తను నమ్ముతావు. దేవా, నీవు నన్ను ఏది చేయమన్నప్పటికీ ఫరవాలేదు, నాజీవితములో నీవు దేనిని నిశ్చయించావో, దానినే నేను స్వీకరించుటకు సిద్ధముగా వున్నాను. అది జీవించే గదిలో జరిగేది. తరువాత ఇంకనూ నీవంటావు ఇంతమటుకు చాలునా? లేదండి.

తరువాత గది పడక గది, తరువాత నీవు ఈపడక గదిలోనికి వెళ్ళినపుడు, అపుడు నీవు సహవాసములోనికి బాంధవ్యములోనికి వెళతావు. నీవు భాంధవ్యములోనికి మారతావు. అప్పుడు నీవు పూర్తి సహవాసమును కలిగియుంటావు. కారణం నీవు భాంధవ్యముగా మారు వరకు నీవు పూర్తి సహవాసమును కలిగియుండలేవు. ఎవరికైనా అది తెలియును.

వినండి, ఈదినమున సంఘముతో కూడా ఆరీతిగానే యున్నది. మనకు ప్రజలు వున్నారు. దేవునితో నూతన జన్మలోనికి, నూతన జీవములోనికి ఎంతోమంది ప్రవేశించుటకు, ఆయనతో సంపూర్ణ భాందవ్యములోనికి వెళ్ళుటకు సిగ్గుపడేవారిని చాలామందిని మనము కలిగియున్నాము. మనము క్రీస్తుయొక్క వధువైయుంటే, అప్పుడే ఎందుకు మనము సహవాసములోనికి వెళ్ళము, అప్పుడు అవమానమంతయు వెనుకబడినదంతయు మననుండి “ఎందుకు పోదు? మనము పూర్తి భాంధవ్యములోనికి వచ్చినట్లయితే, తిరిగి జన్మించి యున్నట్లయితే, నేను దేనిని లెక్క చెయ్యను.. అమెరికాదేశపు ప్రెసిడెంట్ ఒక వీధిలో నిలబడియున్నట్లైతే, నీవు కేకలేస్తావు, హల్లెలూయ, దేవునికి స్తోత్రం, హల్లెలూయ, నీవు ఏదీ లెక్కచెయ్యవు, కారణము నీవు సహవాసములోనికి వచ్చియున్నావు. నీవు తిరిగి జన్మించియున్నావు. నీవు క్రొత్త బిడ్డవు. ఆయనతో సహవాసము చేయుచూ నీవు షకీనా మహిమలో యున్నావు. సోదరుడా, ఈదినమున మనకు ఏమి కావాలి. రక్తము క్రింద ఆరాధన కావాలి. పరిపూర్ణ భాంధవ్యముతో ఆరాధన కావాలి.

అదియే పూర్తిగా చనిపోవుట. ఆయన వాక్యమును వినుట ద్వారా ఆయనతో సహవాసము చేయుటకు, దేవుడు తన కుమారులను, “తన గుణ లక్షణములను ఇక్కడ వుంచాడు.

ప్రసిద్ధిగాంచిన సువార్తికుడైన నాసోదరుడు టి.యల్. ఆస్‌బార్నితో నేను మాట్లాడుచుంటిని. అతడన్నాడు, బ్రదర్ బ్రనహాము, నాపూర్తి ఉద్దేశ్యము అంతయు ఆత్మలను రక్షించుటయే, మరియు నా సమయమునంతటిని క్రీస్తు కొరకు ఆత్మలను రక్షించుటకు యివ్వవలెనని నేను తలచుచున్నాను. అప్పుడు నేను ఈరీతిగా తలంచాను, క్రీస్తుపట్ల నాకున్న ఆసక్తి, నాసొంత ప్రేమ సంగతి ఏమిటి? క్రీస్తు ఆయనను కూడా ప్రేమించుచున్నాడు. మనలను ఆయన ప్రేమించుచున్నాడు. మనము ఎంతో సమయమును వేటికో ఇచ్చుచున్నాము, కాని మనం విడిగా వచ్చి ఆయనతో కూర్చుని, ఆయనను ఆరాధించి, ఆయనతో మాట్లాడి, మరలా మాట్లాడాలని ఆయన కోరుచున్నాడు. నేను దానిని ప్రేమించుచున్నాను. ఓ, అది ఎవరి జీవితములోనైనా అతి గొప్ప సమయమైయున్నది. అది ఆయనతో చక్కగా కూర్చుని, ధ్యానించి, నీ మనస్సులో నుండి అన్నింటినీ తీసివేసికొనుటయైయున్నది (కీర్తనలు 73:28).

ఒక స్త్రీగాని, పురుషుడుగాని, క్రీస్తుతో నిజమైన దైవిక సహవాసము యొక్క రుచిని ఎన్నడైనా కలిగియుంటే, లోకములోని వాటిన్నింటికంటే నా శెలవులన్నింటికంటే నేను దానిని కలిగి ఉండగోరుచున్నాను (ఫిలిప్పీ 2:1-3). నిజము నీవు నాకు విశ్రాంతి నివ్వగోరినట్లయితే, నన్ను క్రీస్తును స్పృశించనిమ్ము. కొంచెము ఆయనతో నన్ను మాట్లాడనియ్యి. నా భారములన్నియు దొర్లిపోవును. అది అంతా అయిపోయినది. లేదు.. నేను ఈలోకములో ఎరిగిన దేనికన్నను, ఆయనతో సహవాసము చేయుటయే, ఆయనతో మాట్లాడుటయే మిన్న.

తన తండ్రికి చేసిన ప్రార్ధనలో యేసు ఒకే విషయాన్ని అడిగాడు. అది ఏమైయున్నదో మీకు తెలుసు. ఒకే విషయము, భూమి మీద ఆయన జీవించిన జీవితము, ఆయన నడచిన మార్గము, తన త్యాగమంతటి తరువాత ఆయన ఒకే విషయాన్ని తండ్రిని అడిగాడు, నేను ఎక్కడ ఉంటానో వారు కూడా అక్కడే ఉంటారు. మన సహవాసము కొరకు ఆయన అడిగాడు. ఆవిషయము ఒక్కటే ఆయన ప్రార్ధనలో తండ్రిని అడిగాడు. ఎల్లప్పుడు మీ సహవాసము, మీరు దానిని చదువగోరినట్లయితే, యోహాను 17:24వ వచనం... అప్పుడు మనము ఎంతగా ఆయనను కోరుకోవాలి?.

ఇప్పుడు వినండి, మీరు దేవుని ఆత్మచేత నిజముగా తిరిగి జన్మించినట్లయితే, దాని భావము ఆయనే నీకు సర్వము. అది ఏదో నియమముల పుస్తకము కాదు. నీవు ఏవిధమైన నిబంధనల ద్వారా జీవించుట లేదు. కానీ నీవు దేవుని కృపద్వారా జీవించుచున్నావు. దేవుని ఆత్మ. ప్రభువా, ఇక్కడ ఎవరైనా ఇంకనూ క్రీస్తు చుట్టూ ఈగొప్ప సహవాసములో ప్రవేశించినట్లయితే, ఈ రాత్రే వారు ఆనిత్యమైన తీర్మానము చేయుదురుగాక. దేవుని ఆత్మతో. నింపబడుదురు గాక ...

బ్రదర్ బ్రెనహామ్ గారు చెప్పారు. ఇది ఒక స్వేచ్ఛాయుతమైన ఆలయము. అది ఒక శాఖగా ఎన్నడూ లేదు. దేవుడు అనుగ్రహిస్తే అది ఎన్నడూ ఒక శాఖగా ఉండదు. కారణము, ఈస్థలములో ప్రేమ తప్ప ఏ నియమము ఉండకూడదని, క్రీస్తు తప్ప ఏ సిద్ధాంతము వుండకూడదని, మరియు బైబిలు తప్ప ఏగ్రంధము ఇక్కడ ఉండకూడదని మనము కోరుచున్నాము. మరియు ఇక్కడ మనకు సభ్యత్వము లేదు, కాని, మనకు సహవాసమున్నది, ఒకరితో ఒకరము ప్రజలందరితో, అన్ని సంఘములతో సహవాసము, ప్రతి ఒక్కరికి ఆహ్వానము మరియు మేము దేవుని వాక్యము చుట్టూ సహవాసము చేస్తాము. దేవుని వాక్యములో సహవాసము చేయడానికి ప్రతి ఒక్కరికి స్వాగతం (2 థెస్సలో 2:1-2), మా మూల సిద్ధాంతము ప్రభువైన యేసును ప్రేమించుటయే. ఒక పండితుల గుంపుగా మేము ఇక్కడ లేము. మేమే కేవలము సాధారణ ప్రజలము. ఒక్క బైబిలును మాత్రమే చదువుటకు ప్రయత్నించుచున్నాము, మరియు అది చెప్పబడిన విధముగా కాకుండా, మరి ఏ విధముగానూ దానికి మా స్వంత తర్జుమా ఇచ్చుటలేదు. యెరుషలేములోనే ఎందుకు ఆరాధించాలని వారు చెప్పుచున్నారు. ఏలయనగా ఒక్క స్థలములో మాత్రమే దేవుడు మనిషితో సహవాసము చేయును, అది బలి అర్పణ రక్తము క్రిందగాక మరి ఏ స్థలములో దేవుడు మానవుని కలుసుకొనడు. నీవు రక్తమును క్రిందకి త్రోసివేసినపుడు, నీవు దేవునితో కలుసుకునే స్థలము తీసివేయబడియున్నది. దేవుడు ఏదేను తోటలో తన మొదటి నిర్ణయమును చేశాడు. అట్లు మానవుడు బలి అర్పణలో చిందింపబడిన రక్తము క్రిందనే ఆయనను ఆరాధించవలెను. అప్పుడు ఆ ఒక్క స్థలములో మాత్రమే దేవుడు మనుషులను కలుసుకొనును. మనుషులను దేవుడు ఎన్నడైనా కలుసుకొనునది ఆ ఒక్క స్థలములోనే. బలి అర్పణలో చిందించిన రక్తము క్రిందనే. ఈదినమున ఆయన మనుష్యులను కలుసుకొనును (హెబ్రీ 10:10-14).

ఇప్పుడు ఇశ్రాయేలు, దేవునితో సహవాసములోనికి వచ్చినపుడు, అక్కడ దేవునితో సహవాసము చేయడానికి ఒకే ఒక స్థలమున్నది. అది ప్రత్యక్ష గుడారములోనే ఉన్నది. ప్రత్యక్ష గుడారములో ఎల్లప్పుడూ బలి జరుగుచూ రక్తము కారుచూనే ఉంటుంది. చిందించిన రక్తము క్రింద కాక, మరి ఏ స్థలములో ప్రజలను కలుసుకొంటానని, దేవుడు ఎన్నడూ వాగ్దానము చేసియుండలేదు. దానిని ఆలోచించండి. ఆమాట ఒక్క నిమిషము మీ మనస్సులో నానాలని నేను కోరుచున్నాము. :

చూడండి, అతడు ఎంత మంచివాడో, ఆమె ఎంత మంచిదో అనే ఒక మనిషి యొక్క స్వంత యోగ్యతలపై కలుసుకొంటానని దేవుడు ఎన్నడూ వాగ్దానము చేసియుండలేదు. అక్కడ వారిని కలుసుకొంటానని ఆయన ఎన్నడూ వాగ్దానము చేసియుండలేదు. నీ సొంత యోగ్యతలపై దేవునితో ఏ సహవాసము నీకు లేదు. చిందించిన రక్తము అను స్థలము క్రింద మాత్రమే నీకు సహవాసము కలదు. ఆదికాండము నుండి ప్రకటన గ్రంథము వరకు మాత్రమే, నిష్కపటమైన ప్రత్యామ్నాయమే, దోషిని,

పశ్చాత్తాపపడిన పాపిని కప్పింది. రక్తం మాత్రమే.

ఇప్పుడు త్వరగా గమనించండి. ఇశ్రాయేలు ప్రత్యక్ష గుడారములోనికి వెళ్ళియున్నారు. రక్తమును చిందించియున్నారు. మరియు ఈప్రత్యక్ష గుడారము అను స్థలములోనే దేవుడు ఒక విశ్వాసితో సహవాసము చేయును. చిందింపబడిన రక్తముయున్న ఆ ప్రత్యక్ష గుడారములో ప్రతిరోజు అక్కడ గొర్రెపిల్ల బలిపీఠము మీద చనిపోతుంది. రక్తము వెళుతూ యుండగా, నల్లని మేఘము ప్రత్యక్ష గుడారము మీద నిలబడియుండును. మరియు దేవుడు పాపమును చూడలేదు, కాబట్టి ప్రజలు రక్తము క్రిందకి వెళ్ళి సహవాసము చేసిరి (2 దినవృత్తా 6,7).

ఈ దినమున మనము సంస్థ ద్వారా ప్రయత్నించాము శాఖలద్వారా ప్రయత్నించాము. విద్యద్వారా ప్రయత్నించాము, శాస్త్రీయ సంపాదనల ద్వారా మనము ప్రయత్నించాము. ఐక్యత ద్వారా మనుష్యులను సహవాసము లోనికి తెచ్చుటకు అన్నివిధాల ప్రయత్నించాము కానీ, వాటిలో ఏమీ పనిచేయలేదు. ఇప్పుడు మనిషి దేవునితో సహవాసము చేయుటకు, మరియు "ఒకరితో ఒకరు సహవాసము చేయుటకు ఒకే స్థలమున్నది. అది సిలువ క్రింద, ప్రతి మనిషి యేసు రక్తమును అంగీకరించినపుడు, యేసు చనిపోయిన సిలువలో మనము కలుసుకొన్నప్పుడు, నేను ఏదీ లెక్కచేయను. అతడు ఎంతో వింతగా తన చెయ్యిచాపి, తను పొరుగువాని చేతిలో తన చేతిని ఉంచి అతనిని సోదరుడా అని పిలుస్తాడు.

మనము సంస్థలుగా సమావేశమై, సంఘ సిద్ధాంతముల గూర్చి అనవసరమైన ఆర్భాటము చేయవచ్చు కానీ, సోదరులుగా మన రక్షకుడైన యేసు రక్తము క్రిందనే మనము కలుసుకొనుగలము, అక్కడ మనకన్నియూ ఉమ్మడిగా యుండును.

ఈదినమున సంఘమునకు కావలసినది అదే, ప్రభువైన యేసు క్రీస్తు రక్తము క్రింద సహవాసము, కనీసము మరణము కూడా దానిని నలుపు చేయలేదు. చల్లబడిపోయిన చేతులతో వారు కరచాలనము చేస్తూ వారు చనిపోతూ వుండగా, నేను వారి మంచము ప్రక్కన ఉండి. గమనించాను, స్తుతులతో కేకలు వేస్తూ చనిపోవటం చూశాను. కారణం వారు సహవాసమును కలిగియున్నారు. వారు ఎక్కడ నిలబడియున్నారో వారు ఎరుగుదురు. ఓ, ఆయనను ఎరుగుటలో, ఎన్నో అనుభవముల గుండా ఎలా ప్రజలు వెళ్ళారో, ఎన్నో అనుభవములు గుండా నేను ఎలా వెళ్ళానో చూశాను. వారు ఎలా... రక్తము క్రిందగాక, మరిదేని ద్వారా దేవునితో సహవాసము చేయుటకు, దేవుని చేరుటకు ప్రయత్నించవద్దు. అది ఒక్కటే మార్గము దేవుడు గుర్తించేది ఆ మార్గమేనని దేవునికి తెలియును. మొదట నీవు వాక్య జలముల ద్వారా కడుగ బడాలి (యోహాను 15:3) తరువాత రక్తము ద్వారా కడగబడాలి. అప్పుడు షకీనా మహిమలోకి ప్రవేశిస్తావు. సహవాసము చేయుటకు లోనికి వెళతావు, అప్పుడు నీవు ఎక్కడ నిలబడియున్నావో నీకు తెలుస్తుంది.

ఇప్పుడు పరిశుద్ధాత్మ వారి మీద క్రుమ్మరించబడిన తరువాత, అది వారిని ఎంతో

మధురమైన హృదయములు గలవారిని చేసియున్నది. చివరకు వారు అన్నింటినీ సమిష్టిగా కలిగియున్నారు. (అ.కా. 2:42-47). అది నిజమేనా? ఓ, ఓ, అది ఎలాంటి సహవాసము, కొన్నిసార్లు ఆపాట మనము పాడుతాము. ఓ, ఎలాంటి సహవాసము. ఓ, ఎలాంటి దైవ సంతోషము.

కాని నిజానికి, యదార్ధముగా, మనము ఒకరి నొకరు చూసియుండలేదు, అది మీకు తెలుసా? మనము ఒకరినొకరము చూసి యుండలేదు. ఒక శరీరములో నుండి ఏదో మాట్లాడుట నీవు వింటావు. అది లోపల ఏమున్నదో దానిని శరీరము అనుకరించుచున్నది. కాబట్టి మనము ఒకరితో ఒకరము మాట్లాడినప్పుడు, నిజానికి మనం శరీరముతో మాట్లాడుట లేదు. అది లోపలయున్న ఆత్మ. కాని లోపలయున్న ఆత్మను బయటయున్న శరీరము గుర్తించుచున్నది.

అందుచేత మనము ఒకరితో ఒకరము మాట్లాడినప్పుడు మనము క్రైస్తవులమో కామో మనము వెంటనే గ్రహిస్తాము. కారణము మనము మాట్లాడుచున్నది. అక్కడ ఆత్మలోని, సహవాసమై యున్నది. మీరు చూశారా, మనము క్రైస్తవులమో కామో, అది ఒకరి నుండి ఒకరికి ప్రతిస్పందనము నిచ్చుచున్నది. అందుచేత మనము ఒకరినొకరము చూచియుండలేదు.

యెరూషలేము గవినులకు బయట, ఆకాశమునకు మరియు భూమికి మధ్య ఆయన పైకెత్తబడి, చనిపోయి, సమస్తమును విమోచించియున్నాడు. ఆయన రక్తము కారుచుండగా, తన కొరకు ఒక సంఘమును శుద్ధీకరించియున్నాడు. తానే స్వయముగా ఆసంఘములో జీవించుటకు, సహవాసము చేయుటకు, మరియు అక్కడకు దేవుడు ప్రతి సాయంకాలము దిగివచ్చాడు. అది సంఘ సమయము. ఇప్పుడు స్నేహితులారా, ఏదో ఒక విధమైన మనస్తత్వ శాస్త్రము నుండి నేను దీనిని మీకు చెప్పుట లేదు. మీ అందరికి తెలుసు. ఎన్నో సంవత్సరాలుగా నేను దయ్యములను వెళ్ళగొట్టుచుంటిని, నీవు కేవలము దానిని ఎరిగియున్నట్లయితే, రాత్రి కూటములు ముగించబడిన వెంటనే, కొన్నిసార్లు ఏమి జరుగుతుందో తెలుసా, మీకు తెలియదు, గుర్తుంచుకో, నీవు బహుగా ఎరిగి యుండవలసినది. కేవలము ఏదో అక్కడ నిలబడి ముందుకు వెళ్ళవద్దు, కారణము, దాని వలన ఏమి ప్రయోజనము లేదు. నిజానికి ఒక దయ్యము నీకు లోబడవలసియున్నచో వాడు దానిని గుర్తిస్తాడు. నీవు ఎంతో బిగ్గరగా కేకలు వేశావు అని కాదు, నీవు ఎంతో నూనెను తలమీద రాసినావని కాదు, దానికి ఆధారమైన దానినే వాడు. అక్కడ గుర్తిస్తాడు. అది సత్యమైయున్నది. (మార్కు 6:12-13).

ఇది భయంకరమైన దినము, ప్రజలు అంతటా చెదరగొట్టబడియున్నారు. కొన్ని వారముల క్రితము నేను ఒక పెద్ద గుడారము క్రింద నిలబడి యున్నాను. అక్కడ ఒక వ్యక్తి తాను దయ్యములను వెళ్ళగొడతానని చెప్పాడు. దాని గురించి నాకు సందేహము లేదు. కాని దురాత్మలు, క్రూరమైన, భిన్నమైన జీవితాలు జీవించేవారి ద్వారా

వెళ్ళగొట్టబడవు. ఈ లోకములోని అతి శక్తి వంతమైన ఆయుధము ప్రేమయే.

నీలోపల ఒక బాటయున్నది, ఆదాము, హవ్వలు మొదలు కొని ప్రతి మనిషిని దేవుడు ఆబాట అనే స్థలమునొద్దనే యుంచాడు. అదే స్వీయ చిత్తము, నీవు జీవించటమా లేక ఫలిస్తావు. నీలోపల వున్నదాని ద్వారా నీ జీవితము పెత్తనము చేయబడుతుంది. చాలామంది బయటవున్న పంచేంద్రియములపై ఆధారపడతారు. వారు మంచివారే, నాకేమియు వ్యతిరేఖత లేదు, కాని వారు 6వ జ్ఞానేంద్రియమైన విశ్వాసముతో సమ్మతిస్తే మంచిది. ఈ ఆత్మ రెండు విధములుగా వున్నది. వాటిలో ఒకటి దేవుని ఆత్మ, మరొకటి దయ్యపు ఆత్మ, నీవు ఒకేసారి యిద్దరు యజమానులను సేవించలేవు (మత్తయి 6:24). నీవు సంపూర్ణముగా దీనికైనా, లేక మరొక దానికైనా లొంగుతావు. నీలో దేవుని ఆత్మ వున్నట్లయితే (రోమా 8:9), నీవు విశ్వాసమును కలిగియున్నావు, మరియు దేవుడు వ్రాసిన ప్రతిమాటను నీవు నమ్ముతావు. ఆమెన్.

Reference :

1. సహవాసమునకు సమీపముగా దేవుడు ఏర్పరచినది. పేరా 40-45, 36.
2. సాతాను ఏదెను. పేజీ 13.
3. గుడ్డి బప్తీస్మమయు (60-0330) పేరా 62.
4. విమోచనము ద్వారా సహవాసము. పేరా 170o203.
5. జరుగనై ఉన్న సంగతులు, పేరా 92.
6. రెండవ ముద్ర, పేజి 177.
7. ఖాళీలో నిలబడుట. పేరా 9+19.
8. నేరారోపణ. పేజి 16-18.
9. దేవుడు సామాన్యతలో మరుగుపరచుకొని ఉన్నాడు. (163-04123E) పేరా 274.
10. నమ్మలేని నిజం. (64-0206B) పేరా 274.
11. పరిశుద్ధాత్మ అనగా ఏమిటి? పేరా 107.
12. షాలోమ్ (64-0112) పేరా 6. 13. సమావేశము (60-1125) పేరా 30.
14. పరిశుద్ధాత్మ ఎందుకొరకు ఇవ్వబడెను? పేరా 29.

Translated by: pastor. DANIEL KASTUPALLI,

KRISHNA DIS. ,ANDHRA PRADESH,

INDIA.